31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 14 డిసెంబర్ 2025 | పేజీలు : 8

## పటిష్ట బందోబస్తు మధ్య బ్యాలెట్ బాక్సుల తరలింపు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 13 :** రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా పటిష్ట బందోబస్తు మధ్య పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్సులను తరలించడం జరిగిందని జిల్లా అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి తెలిపారు. శనివారం కోడిమ్యాల, బీర్పూర్, సారంగాపూర్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లను ఆమె అధికారులతో కలిసి సందర్శించారు. ఈ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుండి ఆయా ప్రాంతాలకు ఎన్నికల సామగ్రిని పటిష్ట పోలీస్ బందోబస్తు మధ్య తరలించడం జరిగిందని, ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా 57 రూటు మొబైల్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల డిఎస్పీ రఘుచందర్, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జగిత్యాలలో పిట్టపోరు కథ!



**కాంగ్రెస్ వర్సెస్ కాంగ్రెస్.!!**
**-సర్పంచ్ ఎన్నికల్లోరెండు వర్గాల మధ్య పోటీ**
**-రసవత్తరంగా మారిన జగిత్యాల**
**-నేడు పోలింగ్ జరిగే కేంద్రం వద్ద ఉద్రిక్తత వాతావరణం**

**జగిత్యాల :** -జగిత్యాల సర్పంచ్ ఎన్నికల్లో పిట్ట పోరు కథ పిల్లి ముగింపు పలికే సామెత అవుతుందా.? ఒకేపార్టీలో రెండు వర్గాలు పరస్పరం ఢీ అంటే ఢీకొనడం వలన ప్రత్యర్థులకు లాభం చేకూరుతుందా?ఇవే ప్రశ్నలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారుతున్నాయి.కారణం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా బీ ఆర్ ఎస్,బీజేపీ పార్టీలు పోటీ పడుతున్నాయి కానీ,జగిత్యాలలో మాత్రం కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ పోటీ చేస్తోంది అంటే రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రావు కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ నెలకొన్నది ఆదివారం జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగలనుంది అనడం కంటే రెడ్డి కాంగ్రెస్ కు రావు కాంగ్రెస్ పార్టీ ప్రమాదంగా మారిందని అంటున్నారు.ఇప్పటికే అర్థం చేసుకున్నరను కుంటున్నాం.ఉమ్మడి రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా జగిత్యాలలో ఎమ్మెల్సీ, జీవనరెడ్డి కాంగ్రెస్,ఎమ్మెల్యే డాక్టర్ సంజీవ కుమార్ ల మధ్య విభేదాలు చెప్పాల్సిన అవసరం లేదు. ఈ సమయంలో వచ్చిన సర్పంచ్ ఎన్నికల్లో ప్రత్యర్థుగా బీజేపీ బీ ఆర్ ఎస్ పార్టీల నేతలు పోటీ పడ్డారు.ప్రధాన పక్షంతో కొట్లాడాల మిత్రులతో కలసి పోవాలా తెలియని స్థితి ఏర్పడింది.జగిత్యాల ఎమ్మెల్యే సంజీవకుమార్ టీ ఆర్ ఎస్ తో తెగదెంపులు చేసుకొని కాంగ్రెస్లో చేరారు కూడా. అయితే అప్పటినుండి ఇద్దరిమధ్య విభేదాలు తలెత్తాయి.అదిష్టం నుంచి పార్టీ పెద్దలు వచ్చి ఇద్దరి మధ్యా విభేదాలు సమసిపోయేలా చేయాలని ప్రయత్నాలు మొదలుపెట్టారు.ఐనా ఇద్దరు నేతల మధ్య విభేదాలు ముదిరి చిచ్చు రేపుతున్నాయి.ఇద్దరు నేతల తీరు సర్పంచ్ ఎన్నికల సాక్షిగా మరింత ఇరుకున పడేలా చేస్తున్నరు. బిఆర్ఎస్ నుండి గెలిచిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడంతో జగిత్యాల నియోజకవర్గంలో



-2లో

# ఆలయాలకు, ఆపదలో ఉన్నవారికి 'జాక్ పాట్ అజయ్'

**-సేవ కార్యక్రమాలతో**
**-తన సొంత ఇంట జరిగిన కార్యక్రమంలో ఊరంతా కొత్త బట్టలు**
**-దైవికి సేవ చేయాలన్నదే ఆశయమంటున్న అజయ్**

**జగిత్యాల జిల్లాలో అసంపూర్తిగా నిలిచిపోయిన దేవాలయాలు, ఆపదలో ఉన్నవారికి సాయం చేయడానికి జాక్ పట్ అజయ్ నేనున్నా అంటూన్నారు. ఇప్పటికీ జిల్లాలోని పలు గ్రామాల్లోని ఆలయాలకు విరాళాలు ఇస్తూ దైవ కార్యక్రమాల్లో నిమగ్నమయ్యారు.ఇంతకు ఎవరూ ఈ జాక్ పట్ అజయ్ అనుకుంటున్నారా.?**







**బీర్పూర్, డిసెంబర్, 13:** దుబాయ్ లో తెలుసు,ఇండియాలో పరిచయం అక్కర్లేని పేరు. ఎలా అంటారా.?ఎందుకంటే దుబాయ్ లో ?33 కోట్ల లక్కీ లాటరీ గెలిచాడు.ఇలా లాటరీ తో అందరికీ పరిచయం అయ్యాడు.ఉపాధికోసం దుబాయ్ వెళ్లి అక్కడే సెటిల్ కావాలఅనుకున్నాడు . అయితే అదృష్టం కలిసి రావడంతో దుబాయ్ నుండి కోటీశ్వరుడు గా ఊరికి బయల్దేరాడు. తనకు వచ్చిన డబ్బుతో జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తుంగూర్ కు వచ్చాడు .త్వరలో జరుగనున్న ఎంపీటీసీ ఎన్నికల్లో గ్రామ ఎంపీటీసీగా ఎన్నికై తమ పల్లెకు సేవచేయాలని గ్రామంలోని ప్రతి ఒక్కరూ విజ్ఞప్తి చేస్తున్నారు. అదృష్టవంతుడైన అజయ్ ఇప్పటికే గ్రామంలోని వేణుగోపాల స్వామి దేవాలయ అభివృద్ధికి తన వంతుగా రూ కోటి రూపాయలను విరాళం అందజేశారు. వయస్సులో చిన్నవాడైన అజయ్ ఈ విధంగా దైవ సేవా కార్యక్రమాల్లో భాగంగా పెద్దవిరాళం ఇవ్వడం ద్వారా గ్రామంలో తన కుటుంబానికి మంచి గుర్తింపు లభించింది.ఆర్థికంగా బలపడిన కుటుంబాలు నగరాలకు వలస వెళున్నాయి కానీ,అజయ్ మాత్రం తమ కుటుంబానికి,గ్రామానికి న్యాయం చేసేందుకు సొంత ఊరు లోనే ఉంటున్నారు.ఇలా చేయడం ద్వారా అజయ్ అందరినీ ఆకర్షిస్తున్నాడు. అందరితో కలిసి పోయే వ్యక్తిత్వం కలిగిన అజయ్ క్రియాశీల రాజకీయాల్లోకి వస్తున్నాడని తెలిసి చాలా మంది గ్రామ పెద్దలు,ప్రముఖులు మద్దతు తెలుపుతున్నారు.అజయ్ అదృష్టవంతుడే అంటున్నారు.

**శ్రీ కృష్ణ ఫౌండేషన్తో పెక్కు మందికి సహాయం: ఓగుల అజయ్**

-రాజకీయాల గురించి నేను ఇప్పుడే చెప్పను .శ్రీ కృష? ఫౌండేషన్ ద్వారా బడి పిల్లలకు 600 సైకిళ్ళు ఇవ్వడం జరిగింది.జగిత్యాల జిల్లా లోని జగిత్యాల, పెంబట్ల, ధర్మపురిమండలం లోని పలు దేవస్థాణాలతో పాటు పొరుగు జిల్లలతో సహా పలు మండలాల్లో చాలా ప్రాంతాల్లో ఉన్న ఆలయాల అభివృద్ధికి కృషిగా డబ్బు ఇచ్చాడు.తన యింట్లో శుభకార్యక్రమాలలో పాల్గొన్న ఊరు మహిళలందరికీ కొత్త చీరెలు పంపిణీ చేయడం,ఊర్లో ఉన్న ఆటో డ్రైవర్లకు ఉచితంగా సెల్ ఫోన్లు అందించడం వంటి కార్యక్రమాలను చేపట్టాడు, ఇది కాకుండా ఆపదలో ఉన్నవారికి తోచినవిధంగా నగదు రూపంలో సాయం అందించడం జరిగింది. శ్రీ కృష? ఫౌండేషన్ తో ఆపదలో ఉన్నా వారి గూర్చి సమాచారం తెలుసుకొని కుల, మతాలకు అతీతంగా పిన్న వయస్సులోనే సేవలు చేయడం అభినందనీయం.

## పోలీసులపై ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు చేయాలి : మందకృష్ణ మాదిగ



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 13:** సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణానికి చెందిన దళిత యువకుడు కర్ల రాజేష్ పోలీసుల చిత్రహింసల వల్ల మ ృతి చెందిన ఘటనపై సంబంధిత పోలీసులపై మర్డర్ కేసుతో పాటు ఎస్సీ%--%ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందక ృష? మాదిగ డిమాండ్ చేశారు.పెద్దపల్లి జిల్లాలోని ఎన్టిపిసి , జ్యోతి భవన్ లో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ ని రాజేష్ తల్లి లలితమ్మతో కలిసి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్య శ్రీ మందక ృష? మాదిగ గారు,జననేత టిపిసిసినాయకులు శ్యామ్ కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందరరేగా మందక ృష? మాదిగ మాట్లాడుతూ, ఎలాంటి ఫిర్యాదు లేకుండానే నవంబర్ 4 నుంచి 10 వరకు రాజేష్‌ను అక్రమంగా పోలీస్ కస్టడీలో ఉంచి తీవ్ర చిత్రహింసలకు గురి చేశారని ఆరోపించారు. చట్టవిరుద్ధమైన కస్టడీ, తగిన వైద్యం అందించకపోవడమే రాజేష్ మ ృతికి కారణమని తెలిపారు. పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్న వివరాలు పూర్తిగా అసత్యమని అన్నారు.బాధితుడి తల్లి మూడుసార్లు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినా ,ఇప్పటి వరకు కేసు నమోదు చేయకపోవడం దళిత కుటుంబంపై జరుగుతున్న వివక్షేనని విమర్శించారు. ఈ ఘటనపై చిలుకూరు ఎస్సై, కోదాడ రూరల్ సిఐలను తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, రాజేష్ మ ృతదేహానికి నిపుణులైన ఫోరెన్సిక్ వైద్యులతో రీ%--%పోస్ట్‌మార్టం నిర్వహించాలని డిమాండ్ చేశారు. అలాగే చిలుకూరు, కోదాడ రూరల్, అనంతగిరి పోలీస్ స్టేషన్లలోని సీసీటీవీ ఫుటేజ్‌లు, రాజేష్ పని చేసిన పెట్రోల్ బంక్ వీడియో ఫుటేజ్‌లు, ఈ కేసులో సహ నిందితుల కాల్ డేటా బయటపెడితే నిజాలు వెలుగులోకి వస్తాయని తెలిపారు. జాతీయ ఎస్సీ కమిషన్ కోదాడకు వచ్చి బాధిత కుటుంబాన్ని పరామర్శించాలని కోరారు.

## కాంగ్రెస్లోకి బీజేపీ సర్పంచ్ అభ్యర్థి

**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, డిసెంబర్ 13 :** హుజురాబాద్ మండలం ధర్మరాజుపల్లి బీజేపీ సర్పంచ్ అభ్యర్థి చిదురాల జ్యోతి మహేందర్ రెడ్డి శనివారం రాత్రి బీజేపీ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ సమక్షంలో వారు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడం మండలంలో చర్చనీయాంశమైంది. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బలంగా ప్రజల్లోకి వెళ్తోందని, మూడో విడత ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుస్తుందన్నారు.

# జగిత్యాలలో పిట్టపోరు కథ!

**మొదటి పేజీ తరువాయి....**

కాంగ్రెస్ పార్టీల్లో రెండు వర్గాలు తయారయ్యాయి. జీవన్ రెడ్డి, సంజయ్ కుమార్ మధ్య అధిష్టానం సయోధ్య కుదర్చకపోవడంతో వీరి మధ్య విబేధాలు తారస్థాయికి చేరుకున్నాయి. సమయం వచ్చినప్పుడల్లా ఒకరి పై ఒకరు మాటల తూటలు పేల్చుతూ, ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకోవడంతో పరాపాటిగా మారింది. అయితే ఈ సమయంలో వచ్చిన సర్పంచ్ ఎన్నికల్లో ప్రత్యర్థులుగా కాంగ్రెస్ రెండు గ్రూపుల అభ్యర్థులు ఉండటం వారి మధ్యే ప్రధాన పోటీ ఉండటం, కొన్ని గ్రామాల్లో వీరికి ధీటుగా బిఆర్ఎస్, బిజెపి అభ్యర్థులు ఉండటంతో ఈ స్థానాల్లో కాంగ్రెస్ లోని రెండు వర్గాల మధ్య పోటీలో బిఆర్ఎస్, బిజెపిలు పలు చోట్ల స్వతంత్ర అభ్యర్థులు గెలిచే అవకాశాలు మెండుగా ఉన్నాయి. జగిత్యాల నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో పైచేయి సాధించడానికి ఇద్దరు నేతలు గ్రామ పంచాయితీ ఎన్నికల ప్రచారంలో తాము బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఇటీవలే బీర్ పూర్ మండలంలోని పలు గ్రామాల్లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో 10 ఏళ్లు అభివ ృద్ధి చేయని యని ఎమ్మెల్యే ఇప్పుడు ఏం అభివ ృద్ధి చేస్తారని చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. తాను బలపర్చిన అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని జీవన్ రెడ్డి ప్రచారం చేస్తున్నారు. అభివ ృద్ధే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డితో కలసి పని చేస్తున్నానని ఎమ్మెల్యే డా.సంజయ్ పేర్కొంటూ తాను బలపర్చిన అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాల అభివ ృద్ధికి నిధులు మంజూరు చేయిస్తానంటూ పేర్కొంటున్నారు. అయితే జగిత్యాల అర్బన్, రూరల్ మండలాలోని చల్ గల్, హస్నాబాద్, అంతర్గాం, అనంతారం, కల్లెడ, సోలాస, మోతె, వంజరిపల్లె, నర్సింగపూర్, ధరూర్, జాబితాపూర్, ధర్మారం, గుల్లపేట, రఘురాములకోట, తిప్పన్న పేట, రాయికల్ మండలంలోని చెర్లకొండాపూర్, ఉప్పుమడుగు, అల్లీపూర్, మైతాపూర్, ఇటిక్యాల, తాట్లవాయి, జగన్నాథ్ పూర్, ఓడ్డెలింగాపూర్, మూటపల్లి, కొత్తపేట, థావన్పెల్లి, రామాజీ పేట, చింతలూరు, బోర్నపల్లి, కిష్టంపేట, అయోధ్య గ్రామాల్లో, బీర్ పూర్ మండలంలోని మంగేళ, కమ్మునూరు, కండ్లపల్లి, చర్లపల్లి, రేకులపల్లి, కోల్వాయి, తుంగూరు, కందెనకుంట, చిన్న కోల్వాయి, చిత్రవేణిగూడెం, రంగసాగర్, కోమన పల్లి, తాళ్లధర్మారం, నర్సింహులపల్లె, బీర్పూర్, ఇంద్రానగర్ గ్రామాల్లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి అనుచరులు, ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అనుచరుల మధ్య పోటీ నెలకొంది. అయితే ఈ గ్రామాల్లో ప్రధానంగా ఈరెండు వర్గాల మధ్య పోటీ ఉన్నప్పటికీ వీరి పోటీతో ఒక్కో చోట బిఆర్ఎస్, బిజెపి అభ్యర్థులు గెలుపొందే అవకాశాలున్నాయి.

# రెండవ విడత సర్పంచ్ ఎన్నికలకు భద్రత ఏర్పాట్లు పూర్తి

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 13:** జిల్లాలో జరుగుతున్న రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి ఆయా ప్రాంతాలకు ఎన్నికల సామగ్రిని పటిష్ట పోలీస్ బందోబస్త్ మధ్య తరలించడం జరిగిందని, ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా రూటు మొబైల్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రెండవ విడతకు సంబంధించి 1276 పోలింగ్ కేంద్రాలలో 134 సర్పంచ్,946 వార్డులకు పోలింగ్ జరుగుతుందని,



దీనికి సంబంధించి (853 ) మంది పోలీసు సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. పటిష్ట ఎస్కార్ట్ తో పోలింగ్ సామాగ్రిని పోలింగ్ కేంద్రాలకు తరలించడం జరుగుతుందని, (57) రూట్స్ లలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటారని, స్పెషల్ (సైకింగ్ ఫోర్స్, స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్, ఎస్.ఐ లతో పెట్రోలింగ్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఓటరు స్వేఛకు భంగం కలగకుండా ప్రలోభాలకు తావు లేకుండా ప్రతి ఓటరు తమ ఓటును స్వేఛగా వినియోగించుకునే ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఓటర్లు ఎవ్వరూ కూడా సెల్ ఫోన్లు, మందుగుండు సామాగ్రి, ఇంక్ బాటిల్స్, వాటర్ బాటిల్స్, పోలింగ్ బూతు లోనికి తీసుకువెళ్లారాదని, సెలీాలు దిగడం నిషేధమన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఎన్నికల సంఘంచే జారీ చేయబడిన నియమాలను పక్కగా అమలు చేస్తామన్నారు. ఎన్నికలు ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉందని కావున విజయోత్సవ ర్యాలీలు, సభలు, బైక్ ర్యాలీలు, డీజే లు వంటి కార్యక్రమాలు నిర్వహించడం పూర్తిగా నిషేధం అన్నారు. ఎంసిసి అమల్లో ఉన్నందున ఆంక్షలను తప్పనిసరిగా పాటించాలని నియమాలను అతిక్రమించే ఏ చర్యనైనా సహించేది లేదని, ఉల్లంఘనలు జరిగితే వెంటనే చట్టపరమైన కేసులు నమోదు చేస్తామన్నారు.

# రెండో విడత ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

## కలెక్టర్ పమేలా సత్పతి

**చురకలు విలేఖరి, తిమ్మాపూర్ డిసెంబర్ 13:** స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నిక ప్రక్రియలో భాగంగా రెండో విడత పోలింగ్ కి అన్నీ ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆదివారం ఉదయం 7 గంటల నుండి పోలింగ్ ప్రక్రియ ప్రారంభమయ్యేందుకు సిబ్బంది సిద్దంగా ఉన్నారు. శనివారం తిమ్మాపూర్ మండలం వాగేశ్వరీ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలింగ్ సిబ్బంది చేరుకుని సామాగ్రిని తమకు కేటాయించిన గ్రామాల్లోని వార్డులకు తీసుకెళ్లారు. సాయంత్రం గ్రామాల్లోని పాఠశాలలకు వెళ్లి పోలింగ్





కి సంబంధించిన అన్నీ ఏర్పాట్లను చేసుకున్నారు. తిమ్మాపూర్ ఎంపీడీవో రాజీవ్ మల్హోత్ర, తహశీల్దార్ కర్ర శ్రీనివాస రెడ్డి, ఎంఈవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో కౌంటర్ల వారిగా, రూట్ల వారిగా, గ్రామాలు, వార్డుల వారిగా వాగేశ్వరీ కళాశాలలో పోలింగ్ సిబ్బందికి సామాగ్రిని అప్పగించారు. డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియను కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఆర్డీవో మహేశ్వర్, డీపీవో జగదీశ్వర్, డీఆర్డీవో శ్రీధర్ పరిశీలించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఎన్నికల అధికారి ఎంపీడీవో తో పాటు అక్కడున్న అధికారులకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఎన్నికలను పకడరేధీగా, ప్రశాంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను ఆదివారం రాత్రి 9 గంటల్లోపు పూర్తి చేయాలని తెలిపారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విధులకు గైర్హాజరైన ఉద్యోగుల వివరాలు అందించాలని తెలిపారు. పోలింగ్ సిబ్బందికి కల్పించిన భోజన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించి ఉద్యోగులను అడిగి తెల్సుకున్నారు. అనంతరం పోలింగ్ సిబ్బంది తమకు కేటాయించిన రూట్ల బస్సుల్లో గ్రామాల్లోకి తరలివెళ్లారు.

**భారీగా పోలీసు బందోబస్తు...**

సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు తిమ్మాపూర్ మండలంలో భారీగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. తిమ్మాపూర్ సీఐ సదన్ కుమార్, ఎల్ఎండీ ఎస్సై శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నికల సిబ్బందికి డ్యూటీలు వేశారు. తిమ్మాపూర్ మండలానికి డీఎస్పీ వేణుగోపాల్ తోపాటు నలుగురు సీఐలు, 10 మంది ఎస్సైలు, 160 మంది సిబ్బంది విధుల్లో పాల్గొన్నారు. కాగా మండలంలో 144 సెక్షన్ అమలులో ఉన్నందున గ్రామాల్లో ఎక్కడా నలుగురు, ఆపైన వ్యక్తులు ఒక చోట ఉండకూడదని ఎల్ఎండీ ఎస్సై శ్రీకాంత్ గౌడ్ ఓటర్లకు, అభ్యర్థులకు సూచించారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

# రెండో విడతకు సర్వం సిద్ధం

**-30 సర్పంచులు,191 వార్డు స్థానాలకు ఎన్నికలు**
**-2 సర్పంచులు,85 వార్డు స్థానాలు ఏకగ్రీవం**
**-పోలింగ్ కేంద్రాలకు తరలిన సిబ్బంది**







**చురకలు విలేకరి, రాయికల్, డిసెంబర్ 13 :** గ్రామ పంచాయతీ రెండవ విడత పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు సహాయ ఎన్నికల అధికారి,రాయికల్ ఎంపీడీవో చిరంజీవి, తహసీల్దార్ నాగార్జున తెలిపారు. రాయికల్ మండల పరిధిలోని 30 గ్రామాల్లో రెండో విడత జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేసారు. ఈ మేరకు 176 పోలింగ్ స్టేషన్లు, 12వందల మంది సిబ్బంది రాయికల్ జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూటర్ నుండి శనివారం సాయంత్రం వాహనాల్లో గ్రామాలకు తరలివెళ్లారు. స్థానిక ఎంపిడిఓ చిరంజీవి, తహసీల్దార్ నాగార్జున, మున్సిపల్ కమిషనర్ మనోహర్, ఎంఇఓ రాఘవులు, ఎస్ఐ సుధీర్ రావు లు సిబ్బందికి ఇబ్బంది లేకుండా గ్రామాలకు తరలించారు. డిస్ట్రిబ్యూటర్ కేంద్రాన్ని డిపిఓ రేవంత్ ,మెట్ పెల్లి డిఎస్పీ రాములు సందర్శించారు. రాయికల్ మండలంలో 32 సర్పంచ్ స్థానాలకు గాను ఇందులో వస్తాపూర్, వీరాపూర్ గ్రామాల సర్పంచ్ స్థానాలకు సింగిల్ నామినేషన్ దాఖాలు కావడంతో ఇక్కడ ఏకగ్రీవమైయ్యారు. మిగిలిన 30 గ్రామాల్లో సర్పంచ్ స్థానాలకు 112 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు.276 వార్డు స్థానాలకు పలు గ్రామాల్లో 86 వార్డు స్థానాలు సింగిల్ నామినేషన్‌తో ఏకగ్రీవమైయ్యాయి.30 గ్రామాల్లో 191 వార్డు స్థానాలకు 450మందివార్డు సభ్యులు పోటీ పడుతున్నారు.5 జోన్లుగా విభజించి 19రూట్లు ఏర్పాటు చేసి 620 మందిఎన్నికలసిబ్బంది పాల్గొంటున్నారు.



## నూతన సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు సన్మాణం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం డిసెంబర్ (13) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదుర్, తిమ్మపుర్, తిమ్మపుర్ తండ, యామపుర్, ఫకిర్ కోండపుర్, వేములకుర్తి,బర్దిపుర్,ములరాంపుర్, ఎర్దండి,కోమటికోండాపుర్, వర్షకోండ, డబ్బ, అమ్మకపేట్, ఇబ్రహింపట్నం, ఎర్రాపుర్, అమ్మకపేట్, కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామలలో శనివారం నుతనంగా గెలుపోందిన సర్పంచ్,ఉపసర్పంచ్, వార్డు ల సభ్యులను అయాగ్రామలలో ని పలు యువజన సంఘల సభ్యులు,వివిధ పార్టీల నాయకులు తదితరులు శాలువలతో ,పులామాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్, భిఆర్ ఎస్,బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సర్పంచ్ సరికెళ్ల లతిక నరేష్ కుమార్‌లకు సన్మానం



**చురకలు ప్రతినిధి కోరుట్ల డిసెంబర్ 13 :** కోరుట్ల మండలం మోహన్ రావు పేట్ గ్రామ సర్పంచిగా సరికిల్లా లతికా నరేష్ కుమార్ ను సర్పంచిగా గెలిపించినందుకు మోహన్రావుపేట గ్రామ ప్రజలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్న రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అందే మారుతి బాపూజీ కాంగ్రెస్ పార్టీ జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షులు ఎట్టెం మల్లేష్ యాదవ్ ఘనంగా సన్మానించారు

# గోదావరిలో వ్యక్తి గల్లంతు

**-గజ ఈతగాళ్లతో మృత దేహం వెలికితీత**



**చురకలు విలేకరి, వెల్గటూర్, డిసెంబర్ 13 :** వెల్గటూర్ మండలం కోటిలింగాల వద్ద గోదావరిలో గోలెం మల్లయ్య అనే వ్యక్తి శనివారం గల్లంతయ్యారు. గల్లంతయిన వ్యక్తి కోసం స్థానిక ఎస్సై ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు గజ ఈత గాళ్ళతో చీకట్లో గంటసేపు గాలింపు చేపట్టి అతి కష్టం మీద మృతదేహాన్ని వెలికితీశారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. గొల్లపల్లి మండలం గంగాపూర్ గ్రామంలో మానుక పెద్ద భూమయ్య అనే వ్యక్తి మృతి చెందగా, ఆయన అంత్యక్రియలకు హాజరైన అనంతరం స్నానం కోసం మల్లయ్య గ్రామస్తులతో కలిసి కోటిలింగాల తీరంలోని గోదావరికి వచ్చారు. అందరితో కలిసి స్నానం చేస్తూ ఈదుకుంటూ నది లోపలికి వెల్లాడు. కొంతదూరం ఈదుకుంటూ వెళ్లి తిరిగి వచ్చే క్రమంలో శక్తి సరిపోక తీరం చెరకుండానే నదిలో మునిగిపోయాడు. ఈ సంఘటన మొత్తం అతని తో వచ్చిన వారి కళ్ళముందే జరిగిన ఎవరూ కాపాడే ధైర్యం చేయలేక పోయారు. ఆయన వెంట వచ్చిన వారుకూడా అంతగా ఈతరాని వ్యక్తులే కావటం వల్ల కళ్ల ముందే మల్లయ్య మునిగి పోతున్న అతన్ని కాపాడే ధైర్యం చేయలేకపోయారు. నదిలో అతడు మునిగి పోతూ కొన్ని సెకండ్లు కాపాడమని అరిచినా ఎవ్వరూ సాహసం చేయలేదు. దీంతో మల్లయ్య (50) నదిలో మునిగి గల్లంతయ్యాడు. అయితే స్థానిక పోలీసులు గల్లంతయిన వ్యక్తి కోసం గజ ఈతగాళ్లతో గాలింపు చేసి మృత దేహాన్ని వెలికి తీశారు.మృతునికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు.

# గ్రామాభివృద్ధికి సేవకుడిలా పని చేస్తా

**-అన్ని వర్గాలకు అండగా ఉంటా**
**-ధర్మారం సర్పంచ్ దోడ రంజిత్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి కోరుట్ల, డిసెంబర్ 13 :** గ్రామాభివృద్ధికి తాను సేవకుడిలా పని చేస్తానని ధర్మారం నూతన సర్పంచ్ దోడ రంజిత్ రెడ్డి అన్నారు. తన రాజకీయ జీవితంలో ఎన్నోసార్లు ప్రజలకు అండగా నిలిచానని ఆయన తెలిపారు. కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు ఆశీస్సులతో భారీ మెజారిటీతో విజయం సాధించినందుకు గ్రామ ప్రజలకు దోడ రంజిత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు అండతో గ్రామానికి పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు తీసుకువచ్చేందుకు కృషి చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, సీఎం రిలీఫ్ ఫండ్, కల్యాణ లక్ష్మీ చెక్కులు, లక్షల రూపాయల విలువైన డ్రైనేజీ పనులు, సీసీ రోడ్ల నిర్మాణానికి కృషి చేసినట్లు వివరించారు.తనను సర్పంచ్‌గా గెలిపించినందుకు గ్రామంలో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. డ్రైనేజీ సమస్యలు, గ్రామ పంచాయతీ పరిధిలో మరుగుదొడ్ల నిర్మాణం, పాఠశాలల మరమ్మత్తులు, ఇందిరమ్మ ఇండ్లు, తాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతానన్నారు. ఈ సర్పంచ్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో తనను గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ, గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు.

# జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి

**-మాజీ మంత్రి జీవన్ రెడ్డి**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 13 :** జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. శనివారం టిపిసిసి సేవాదళ్ సెక్రెటరీ బోగోజి ముఖేష్ కన్నా ఆధ్వర్యంలో కాంగ్రెస్ సేవాదళ్ ఆన్లైన్ సభ్యత్వ నమోదును మాజీ మంత్రి జీవన్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు గాజంగి నందయ్యలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో సేవాదళ్ ఆర్గనైజేషన్ చాలా కీలకమైందని, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను పార్టీ కార్యక్రమాలను క్రింది స్థాయి వరకు తీసుకెళ్లేది కాంగ్రెస్ సేవాదళ్ కార్యకర్తలేనని సేవాదళ్ సభ్యత్వంలో కార్యకర్తలు ముందుండాలని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడు తున్న అభివృద్ధి పథకాలను పేద ప్రజలకు అందే విధంగా సేవా సేవాదళ్ కార్యకర్తలు కష్టపడాలని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాటిపర్తి విజయ లక్ష్మి దేవేందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గాజుల రాజేందర్, నాయ కులు దేవనపల్లి రాజేందర్, నాగ భూషణం, మహేందర్, వినయ్ రాకేష్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ

**-స్వామివారికి పంచామృత అభిషేకాలు**
**-భజన సంకీర్తనలు, వేటతుల్లి ఆట ఆడిన అయ్యప్పలు**











**చురకలు ప్రతినిధి, మెట్పల్లి , డిసెంబర్ 13 :** జగిత్యాల జిల్లా మెట్పల్లి పటణం లో గోల్ హన్మన్ వద్ద శనివారం అయ్యప్పస్వామి పడిపుజ కన్నెస్వామి తాటికొండ రణదిర్,తాటికోంఢ జయకృష్ణల స్వగృహంలో పడిపూజను చేసుకోగ గురుస్వామి మారుతి చారి కరకమములచే గణపతి ,సుబ్రహ్మణ్యం కలిశ, గంట, అయ్యప్ప స్వామి అభిషేకాలు ,అయ్యప్ప స్వామి అష్టోత్తర, స్వామి వారి 18 మెట్ల పూజ కార్యక్రమం,అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. భక్తులు అయ్యప్ప స్వామి దీక్ష పరులు భజన సంకీర్తనలు అలరించాయి. పూజా కార్యక్రమం అనంతరం స్వామివారికి ఎంతో ఇష్టమైన వేటతుల్లి ఆట ఆడారు. 18 మెట్లలకు ప్రత్యేక పుజలు చేసీ కర్పూరం వెలిగించారు. ఈకార్యక్రమంలో గురు స్వాములు ఎలిగేటీ రమేష్,అంకతి భరత్ కుమార్,బసెట్టి హరిష్,ప్రసాద్, శ్రీనివాస్,ఎం చందర్ ,అరె రమేష్,పుప్పాల రాజేష్,సోమ నరేంధర్ ,కట్ట భూమేష్,కట్ట పవన్,తాటికోంఢ రామకృష్ణఎనగందుల ఉదయ్,కోరుట్ల రాజు,జెట్టీ ప్రశాంత్ ,రామగిరి మణిదిఫ్,ముక్క కృష్ణభరత్,ఎలగందుల అఖిల్,బోబ్బిలి రాజశేఖర్,వెంకటేష్ అయ్యప్ప స్వామి దీక్ష పరులు,మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరచిన "కృష్ణవేణి" కుసుమాలు




**చురకలు ప్రతినిధి కమాన్పూర్ డిసెంబర్ 13 :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గల నందన గార్డెన్స్లో జరిగిన వేదిక్ మ్యాథ్స్ మరియు అబాకస్ జిల్లాస్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి వేదిక్ మ్యాథ్స్లో ప్రథమ స్థానంలో 8వ తరగతి చదువుతున్న సాగర్ల. రమ్య ,అబాకస్లో ప్రథమ స్థానంలో 5వ తరగతి చదువుతున్న బిరుక శ్రీవాణి, ద్వితీయ స్థానంలో 4వ తరగతి చదువుతున్న శాన్వి శ్రీలతో పాటు కాన్సోలేషన్ విభాగంలో రియా అర్బా,సాయి వర్షిణి, రిషి, రంజిత్ కుమార్, తేజ శ్రీ, లోహిత లు బహుమతులు పొందారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్ లు మాట్లాడుతూ ఈ విజయం సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు,వారి విజయం నకు కారణమైన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు శు భాకాంక్షలు తెలిపారు.

## నకాశి కళాకారుడు లక్ష్మీనారాయణ మృతి తీరనిలోటు



**చురకలు విలేకరి,జగిత్యాల, డిసెంబర్ 13 :** జగిత్యాల జిల్లా తొలి తరం నకాశి కళాకారుడు, చిత్రకారుడు ధనూరి లక్ష్మీనారాయణ మ ృతి కళా రంగానికి తీరని లోటని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం అధినేత గుండేటి రాజు అన్నారు. శనివారం లక్ష్మీనారాయణ అనారోగ్యంతో మరణించారు. జగిత్యాల జిల్లాలో లక్ష్మి నారాయణ మోహర్రం పండుగకు పెద్ద పులులు పుర్రెలు,బోనాల బొమ్మలు తయారు చేయడంలో నిపుణులు కాగా,ఎందరినో ఈ కళలో తీర్చిదిద్ది వాళ్ళ భవిష్యత్తుకు పునాదులు వేశాడు. లక్ష్మి నారాయణ మృతి పట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్,కళాస్త్రి అధినేత గుండేటి రాజు,నకాశి సంఘం ప్రతినిధి నాంపల్లి రాజశేఖర్,మాజీ బల్దియా వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ బాలే శంకర్, కప్పల శ్రీకాంత్ తదితరులు సంతాపం ప్రకటించారు.

## జగిత్యాలలో ఎన్నికల సిబ్బంది ఆందోళన

**-కనీస వసతుల కల్పించని అధికారులు...?**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 13 :** జగిత్యాల జిల్లా కేంద్రంలో రెండవ విడత గ్రామ పంచాయితీ ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో శనివారం ఎన్నికల సిబ్బంది ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా ఎన్నికల సిబ్బంది మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలకు కావాల్సిన స్టేషనరీ, ఇతర సామాగ్రి సరిగ్గా ఇవ్వడం లేదని, పోలింగ్ అధికారులు,సహాయ పోలింగ్ అధికారులు, సిబ్బందికి కనీస వసతులు కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గంటల తరబడి లైన్లో నిల్చున్నా కనీస భోజన,తాగునీటి సౌకర్యాలు కూడా కల్పించలేదన్నారు. విధులకు గైర్హాజరైతే షోకాజ్ నోటీసులు ఇస్తామని హెచ్చరించినా అధికారులు,విధులు నిర్వర్తించడానికి వచ్చిన సిబ్బందికి కనీస వసతులు కల్పించడంలో విఫలమయ్యారన్నారు.

## సుడా కమర్షియల్ బిల్డింగ్,ఐడిఎస్ఎంటి పనులు పరిశీలించిన సుడా చైర్మన్



**చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 13 :** సుడా కమర్షియల్ బిల్డింగ్ మరియు ఐడీఎస్ఎంటి పనులను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పరిశీలించారు. సంక్రాంతి వరకు ఐడీఎస్ఎంటి పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. సుడా కమర్షియల్ బిల్డింగ్ పనులు ఇంకా వేగవంతం చేసి మార్చి వరకు మొదటి దశ పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. డిఈఈ రాజేంద్ర ప్రసాద్,కాంట్రాక్టర్లు ఉమేందర్ రావు,చిందం శ్రీనివాస్, అజ్మల్ తదితరులు పాల్గొన్నారు.

# రెండోవ విడత పంచాయితీ ఎన్నికలకు భారీ బందోబస్తు

**-శాంతియుత ఎన్నికల నిర్వహణే లక్ష్యం : రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 13 :** రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ లలో రెండో విడుత గ్రామపంచాయతీ ఎన్నికలు ఫ్రీ అండ్ ఫేర్ ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా పోలీస్ శాఖ పటిష్ఠ బందోబస్తు నిర్వహించడం జరిగిందని ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ హెచ్చరించారు.రామ గుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ పరిధిలో రెండోవ విడుత పాలకుర్తి,అంతర్గం,జూలపల్లి,ధర్మారం 04 మండలాలలో 73... గ్రామ పంచాయతీలు97.. పోలింగ్ కేంద్రాలలో,684..పోలింగ్ లొకేషన్స్, మంచిర్యాల జోన్ పరిధిలో ..బెల్లంపల్లి , కన్నేపల్లి,భీమిని,తాండూర్,నేన్నెల, కాసిపేట్,వేమనపల్లి 07 మండలాలలో ..114. గ్రామపంచాయతీలు,112.... పోలింగ్ కేంద్రాలలో,724 పోలింగ్ లొకేషన్స్. మొత్తం రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధి లో 1680... మొత్తం పోలింగ్ కేంద్రాలలో సాధారణ పోలింగ్ కేంద్రాలు-1161...., క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు-..519 కలవు.

**రెండో విడుత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు**

డీసీపీ - 02 , ఏసీపీ - 07, సీఐలు - 30, ఎస్ఐలు - 95, ఏఎస్ఐలు/హెడ్ కానిస్టేబుళ్లు-270, కానిస్టేబుళ్లు - 520, హోం గార్డులు - 240, ఆర్మ్‌డ్ సిబ్బంది -190,క్యూ ఆర్ టి టీమ్స్ - 32,రూట్ మొబైల్ పార్టీలు -62, మిగతా సిబ్బంది, సుమారు 200, మొత్తంగా సుమారు 1700 మంది పోలీస్ మరియు భద్రతా సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.కమిషనరేట్ పరిధిలో రెండో విడుత గ్రామ పంచాయతీ ఎన్నికలకు అవసరమైన బందోబస్తు ఏర్పాట్లు పూర్తి చేశాం. ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నాం. అనుమానిత వ్యక్తులను బైండోవర్ చేశాం. చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి భద్రత కట్టుదిట్టం చేశాం. ఎక్కడైనా ఇబ్బందులు ఏర్పడితే, స్థానిక పోలీస్, డయల్ 100కు సమాచారం ఇవ్వాలి. ప్రజలు ప్రశాంత వాతావర ణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలి అని సీపీ తెలిపారు. పోలీస్ సిబ్బందితో రూట్ మొబైల్స్, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఏర్పాటు చేసి ఎన్నికల ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా పటిష్టమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కమీషనరేట్ లో ప్రశాంత వాతావరణం లో ఎన్నికలు నిర్వహించుటకు క్రిటికల్ పోలింగ్ గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహించి ఎన్నికలపై ప్రజల్లో భరోసా కల్పించడం జరిగిందని సీపీ అన్నారు.

# ఈనెల 23న దీపాలంకరణ పోటీలు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 13 :** ఈ నెల 23న, సింగరేణి ఆవిరావ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలో సింగరేణి ఉద్యోగుల కుటుంబ మహిళలకు దీపాలంకరణ పోటీలు, ఆటల పోటీలు, ఉత్తమ పర్యావరణహిత గృహాలంకరణ పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఏరియా అధికార ప్రతినిధి బి.సుదర్శనం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 18 న సాయంత్రం 4:00 గంటలకు స్థానిక రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణంలోని సి.ఇ.ఆర్. క్లబ్ నందు సింగరేణి ఉద్యోగుల కుటుంబ మహిళలకు ఆటల పోటీలు, 16 న మధ్యాహ్నం 3:30 గంటలకు మహిళా ఉద్యోగులకు జి.యం. కార్యాలయ ఆవరణలో ఆటల పోటీలు, ఈ నెల 15 న మధ్యాహ్నం 3 గంటలకు సెంటినరీ కాలనీ డిస్పెన్సరీ ప్రాంగణంలో సింగరేణి ఉద్యోగుల కుటుంబాల చిన్నారులకు వెల్ బేబీ షో పోటీలు, 17 న మధ్యాహ్నం 3:00 గంటలకు స్థానిక కమ్యూనిటీహాలు నందు దీపాలంకరణ పోటీలు, 20 న ఉత్తమ పర్యావరణహిత గృహాలంకరణ (కంపెనీ క్వార్టర్లు) పోటీలను నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. వెల్ బేబీ షో పోటీలలో పాల్గొనేవారు డిస్పెన్సరీ కార్యాలయం నందు సంప్రదించి చిన్నారుల టీకాల కార్డు తో పాటు, ఉద్యోగి గుర్తింపు కార్డు అందజేసి నమోదు చేయించుకోవాలని కోరారు. ఉత్తమ పర్యావరణహిత గృహాలంకరణ పోటీలలో పాల్గొను ఉద్యోగులు ఈ నెల 19 సాయంత్రం 5 గంటలలోపు జి.యం. కార్యాలయంలోని పర్సనల్ విభాగం నందు సంప్రదించి వారి పేరు, క్వార్టర్ వివరాలతో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కోరారు. ఈ నెల 23 న ఉదయం 9 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు స్థానిక రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణం నందు నిర్వహించనున్న సింగరేణి ఆవిరావ్ దినోత్సవ వేడుకలకు సింగరేణి ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

# మానవాళి కోసమే యేసుక్రీస్తు జన్మ

**-స్త్రీల క్రిస్మస్ వేడుకల్లో పల్లె సుశీల**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (మంథని), డిసెంబర్ 13 :** సర్వ మానవాళి రక్షణ కోసమే యేసుక్రీస్తు జన్మించాడని వాక్యోపదేశకులు పల్లె సుశీల అన్నారు. శనివారం మంథని పట్టణంలోని శ్రీపాద కాలనీ సీయోను చర్చిలో స్త్రీల సెమీ క్రిస్మస్ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యేసుక్రీస్తు జన్మ అత్యంత పవిత్రమైనదని, క్రిస్మస్ పండుగ సంతోషం అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ ప్రత్యేక క్విజ్, పాటల పోటీలను నిర్వహించి బహు మతులు అందజేశారు.కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి సహపంక్తి భోజ నాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీయోను స్త్రీల సమాజం నాయకులు ఎంకే హేమలత,అంకరి పద్మజా,సొల్ల ప్రేమలత,దూడ ఆమని,అజ్మీర షారోన్, ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్, పాస్టర్లు మంథని మార్కు,దూడ మహేష్, అజ్మీరా దయరాజు,సంఘ పెద్దలు ఎంకే జోసెఫ్,మంథని ప్రసాద్,అందే రమేష్, దాసరి సదానందం, రామగిరి కుమార్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## గుంజపడుగు సర్పంచ్‌కు సన్మానం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 13 :** గుంజపడుగు సర్పంచ్ దండవేన సంధ్యబానేష్ ని ముదిరాజ్ యువత జిల్లా అధ్యక్షులు పోతరవేని క్రాంతి సన్మానించారు.ఇటీవల తెలంగాణ లో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో మంథని మండలం గుంజపడుగు గ్రామం నుండి ఇండిపెండెంట్ అభ్యర్థి గా పోటీ చేసి 1278 ఓట్ల భారీ మెజారిటీ గెలుపొందిన దండవేన సంధ్యబానేష్ ని మంథని లో తన కార్యాలయంలో గుంజపడుగు మాజీ ఎంపీటీసీ వైస్ ఎంపీపీ ముదిరాజ్ కుల సంఘం నాయకులు అయిన ఊదరి శంకర్‌తో కలసి ఘనంగా పెద్దపల్లి యువత జిల్లా అధ్యక్షులు పోతరవేని క్రాంతికుమార్ సన్మానించారు.ఈ సందర్భంగా క్రాంతి కుమార్ మాట్లాడుతూ రాబోయే ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికల్లో ముదిరాజ్ లు మెజారిటీ స్థానాల్లో గెలుపొందాలని పిలుపునిచ్చారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికలలో రిటర్నింగ్ అధికారులకు అన్యాయం





**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 13 :** ప్రస్తుతం జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికలు ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలకు అయోమయాన్ని, ఇబ్బందులు సృష్టిస్తున్నాయి.సీనియారిటీ ప్రకారం విధులు కేటాయించడం లో విఫలం అయిన అధికారులు, ఎక్కడ లేని విదంగా దూర ప్రాంతాల్లో డ్యూటీ వేసి ఇబ్బంది పెట్టారు.ఇది ఇలా ఉంటే ఈ ఎన్నికలలో అతి కీలక భాధ్యతలు నిర్వహించే రిటర్నింగ్ అధికారుల పట్ల ప్రభుత్వం వ్యవహరించిన తీరు తీవ్ర అన్యాయంగా ఉంది.2 నుండి 3సార్లు శిక్షణ పేరుతో తిప్పి దాదాపు 10 రోజులు విధి నిర్వహణలో పాల్గొన్నందుకు, వారికి సగటున రోజుకి 200 రూపాయలు చెల్లించి మొత్తం 2000 రూపాయలు ఇస్తున్నారు.గతంలో హనారోరిమ్‌తో పాటు ప్రతి రోజు డిఏ చెల్లించే విధానం ఉండేది.ఆ రకంగా కాకుండా ఒక రోజు డ్యూటీ చేసిన అబ్జర్వర్‌కి ఇచ్చిన అమౌంట్ ఇచ్చి అవమాన పరుస్తూ తీసుకున్న నిర్ణయం తక్షణమే వెనక్కి తీసుకొని పాత విధానంలో చెల్లింపులు చేయాలి అని పిఆర్‌టియుటిఎస్ పెద్దపల్లి జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గందు కృష్ణమూర్తి,కానుగంటి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

## మహాధర్నాను విజయవంతం చేయండి

**-టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి విజ్ఞప్తి**



**చురకలు విలేఖరి,హైదరాబాద్, డిసెంబర్ 13 :** ఈనెల 14న న్యూఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో ఏఐసిసి అధ్వర్యంలో 'ఓట్ చోర్ వ్యతిరేక మహా ధర్నా' కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్లు టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఓట్లలో అవకతవకలు చోటు చేసుకున్నందుకు రాజ్యాంగాన్ని రక్షించడానికి ఐక్యతను చాటి చెప్పేందుకు ఈనెల 14న న్యూఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో ఓట్ చోర్ వ్యతిరేక మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు, ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రం నుండి టిపిసిసి అధ్యక్షులు బి.మహేష్ కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

**-కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు**
**-వొడితల ప్రణవ్ బాబు**



**చురకలు విలేఖరి వీణవంక డిసెంబర్ 13 :** వీణవంక మండలంలో శనివారం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ వార్డ్ సభ్యులకు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పాల్గొన్నీ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పని చేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని, 2ఏళ్లలో అనేక సంక్షేమ పథకాలు గడప గడపకు అందించామని, అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మరింత బలం చేకూర్చాలని కోరారు.గ్రామంలో మంచి చేసే వారికి అవకాశం ఇవ్వాలని కోరారు. గ్రామంలో ఇప్పటికే కొన్ని సమస్యలు పరిష్కారం చూపెట్టామని, మరిన్ని నిధులు తీసుకొచ్చి మరింత అభివ ృద్ధి చేస్తాం అని అన్నారు. అదేవిధంగా మండలంలోని సర్పంచ్ అభ్యర్థులు బేతిగల్ చిందురాల సరస్వతి దామోదర్ ,కనపర్తి అల్లపురెడ్డి పద్మ-శ్రీనివాస్ రెడ్డి,వల్బాపూర్ అందే శ్రీమతి కుమార్, నర్సింగాపూర్ గూటం సమ్మిరెడ్డి,కిష్టంపేట అప్పాల తిరుమల శంకర్, గంగారం అంబటి రవళి సురేందర్ రెడ్డి, చల్లూరు ఏలే మధుసూదన్ లను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రఘుపాల్ రెడ్డి,గంగాడి రాజిరెడ్డి,గంగాడి తిరుపతి రెడ్డి,ఎండి సాహెబ్ హుస్సేన్, ఎల్లారెడ్డి, పుల్లూరి కుమార్, చొక్కా రావు, పర్లపల్లి రమేష్, అల్లపురెడ్డి దేవేందర్ రెడ్డి,శ్రీపాల్ రెడ్డి,ప్రసాద్,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# దళితుల న్యాయం, విద్య హక్కే కాంగ్రెస్ లక్ష్యం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 13 :** ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో శనివారం న్యూఢిల్లీలో నిర్వహించిన అడ్వైజరీ కౌన్సిల్ సమావేశం ఘనంగా జరిగింది. ఈ కీలక సమావేశానికి లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కె.సి. వేణుగోపాల్ రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తదితర జాతీయ స్థాయి కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు.ఈ సమావేశంలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ పాల్గొన్నారు.జై భీమ్ - జై సంవిధాన్ - జై కాంగ్రెస్ నినాదంతో జరిగిన ఈ సమావేశంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరంపై విస్తృతంగా చర్చ జరిగింది.దళితులు, వెనుకబడిన వర్గాల హక్కుల పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని నేతలు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ,గత ఆరు నెలలుగా దేశవ్యాప్తంగా ఎస్సీ విభాగం సమావేశాలను రాహుల్ గాంధీ మరియు రాజేంద్ర పాల్ గౌతం అత్యంత చురుకుగా నిర్వహిస్తూ దళిత సమాజాన్ని ఒక తాటిపైకి తీసుకువస్తున్నారని తెలిపారు. దళితుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన ఎస్సీ నేషనల్ కమిటీ లో తనను సభ్యుడిగా చేర్చినందుకు రాహుల్ గాంధీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈరోజు సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ,దళిత సమాజానికి న్యాయం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమని రాజ్యాంగం మరియు డాక్టర్ అంబేద్కర్ ఆశయాలే పార్టీకి మార్గదర్శకమని స్పష్టం చేశారని వంశీ కృష్ణ తెలిపారు.అలాగే, బీజేపీ-ఆర్ఎస్ఎస్ అనుసరిస్తున్న మనుస్మ ృతి ఆధారిత భావజాలం దేశానికి హానికరం అని రాహుల్ గాంధీ హెచ్చరించారని చెప్పారు.అదేవిధంగా,రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 అయితే అదేదో డే టైం లో చేయాలి - విద్య హక్కు అంశంపై తాను ఇప్పటికే పార్లమెంట్‌లో మాట్లాడిన విషయం ను ఎంపీ వంశీ కృష్ణ గుర్తు చేశారు.దళితులు మరియు బలహీన వర్గాలకు నిజమైన సాధికారత విద్య ద్వారానే సాధ్యమని,విద్య హక్కును బలోపేతం చేయకుండా సామాజిక న్యాయం సాధ్యం కాదని ఆయన స్పష్టం చేశారు.అంబేద్కర్ ఆలోచనలను ఆధారంగా చేసుకుని దేశవ్యాప్తంగా దళితులను ఐక్యపరుస్తూ ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చిన రాహుల్ గాంధీ మార్గదర్శకత్వంలో,ప్రజాప్రతినిధిగా దళితుల సమస్యలపై దేశమంతటా తన వంతు బాధ్యతను పూర్తిగా నిర్వర్తిస్తానని ఎంపీ గడ్డం వంశీకృష్ణ తెలిపారు.

## జువ్వాడి నర్సింగరావు కోరుట్ల నియోజకవర్గంలో

# విజయపథంలో సాగుతున్నారు

**-కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం ఏ. రహీం, బిలాల్ పుర కోరుట్ల**



**చురకలు ప్రతినిధి, కోరుట్ల డిసెంబర్ 13 :** కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం.ఏ. రహీం మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలోని కోరుట్ల మండలంలోని అనేక గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పోటీ చేసిన సర్పంచ్ అభ్యర్థులు, పార్టీ గుర్తు లేకున్నా ఘన విజయాలు సాధించారని తెలిపారు.కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జువ్వాడి నర్సింగరావు అభివృద్ధి పథంలో నియోజకవర్గాన్ని ముందుకు నడిపిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివ ృద్ధి కార్యక్రమాలకు గ్రామాల ప్రజలు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ మద్దతు ఉన్న సర్పంచ్ అభ్యర్థులను భారీ మెజార్టీలతో గెలిపించారని పేర్కొన్నారు.జువ్వాడి నర్సింగరావు, కృష్ణారావు లు నియోజకవర్గ ప్రజలకు 24 గంటల పాటు అందుబాటులో ఉంటూ, ప్రజల సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. వారి సేవలను గుర్తించిన నియోజకవర్గ ప్రజలు జువ్వాడి నర్సింగరావు సేవలను హ ృదయపూర్వకంగా అభినందిస్తున్నారని ఎం.ఏ. రహీం అన్నారు.

## ఆర్జీ 3లో చీఫ్ కన్సర్వేటర్ పర్యటన



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 13 :** తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ డాక్టర్ సి.సువర్ణ ఐఎఫ్ఎస్ శనివారం రామగుండం-3 ఏరియా లో పర్యటించారు. రామగిరి అతిథి గ ృహం నందు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు కలిసి పుష్పగుచ్చాన్ని అందజేసి స్వాగతం పలికారు.అనంతరం ఓసిపి-2 ఉపరితల గనినీ సందర్శించి వ్యూ పెయింట్ నుండి క్వారీని పరిశీలించారు. తదుపరి మొక్కను నాటారు. సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం అవసరమైన అటవీశాఖ భూములకు సహాయ, సహకారాలు అందించాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ కోరారు. అందుకు తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ సానుకూలంగా స్పందించారు.కార్యక్రమంలో అటవీ శాఖ సిసిఎఫ్ ప్రభాకర్, డిఎఫ్ఓ శివయ్య, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, ఎస్టేట్స్ అధికారి ఐలయ్య, ఇతర అధికారులు, ఫారెస్ట్ అధికారులు తదితరులు ఉన్నారు.

## ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 13 :** కమాన్‌పూర్ మండలం గుండారం గ్రామ సర్పంచ్ జంగిలి పోచాలు ప్రజలకు కృతజ్ఞత తెలిపారు. ఇటీవల సర్పంచ్ ఎన్నికల్లో గుండారం సర్పంచ్‌గా గెలుపొందిన పోచాలు రాజాపూర్ గుండారం గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ తమకు ఓటు వేసి గెలిపించినందుకు ధన్యవాదాలు అంటూ ప్రజలను కలిశారు.తమపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించినందుకు గాను గుండారం గ్రామాన్ని అన్ని విధాల అందరి సహకారంతో అభివృద్ధి చేస్తానని జంగిల్ పోచారం తెలిపారు.ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఒకటవ వార్డు సభ్యుడు బొడ్డు రవీందర్ జంగిలి శేఖర్, జంగిలి కృష్ణ దండే రజనీకాంత్, జంగిలి తిరుపతి, జంగిలి లక్ష్మణ్, బాణాల కుమార్, తంగేనా పల్లి నరేష్, గుర్రాల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలబోతారంలో ఎన్నికల కోలాహలం

**-రెబెల్స్ పోరులో గెలుపెవరిదో?**



**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**

సైదాపూర్ మండలం ఏలబోతారం గ్రామపంచాయతీ ఎన్నికలు ఉత్కంఠను రేపుతున్నాయి. ఏలబోతారం సర్పంచ్ స్థానం ఎస్సి జనరల్ అయింది. ఇక్కడ కాంగ్రెస్ నుండి మేకల రవీందర్, అందాసు భీమయ్య, బి ఆర్ ఎస్ నుండి నమిండ్ల రాజు, కొయ్యడ రాజేందర్, మిడిదొడ్డి సుధాకర్, స్వతంత్ర అభ్యర్థులుగా నమిండ్ల రవీందర్, నమిండ్ల రాజేందర్, పోడేటి శ్రీనివాస్ కలిపి మొత్తం తొమ్మిది మంది పోటీలో ఉన్నారు. బీజేపీ నుండి ఇక్కడ అభ్యర్థి లేకపోవడం గమనార్హం. ఇక్కడ మొత్తం 1579 ఓట్లున్నాయి. ఇందులో పురుషులు 754 కాగా, మహిళలు 825. ఇక్కడ నమిండ్ల రాజు, మేకల రవీందర్ మధ్యే గట్టి పోటీ ఉందని భావిస్తున్నారు. తొమ్మిదిమంది అభ్యర్థులు ఉధ ృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. గెలుపు ఎవరిని వరిస్తుందన్నది ఈ నెల 17 న తేలనుంది.

### మాజీ ప్రధాని పివి స్వగ్రామం వంగరలో

# కొత్త సర్పంచ్ గజ్జెల సృజనకు ఘన సన్మానం

**-పంచాయతీ కొత్త పాలకవర్గాన్ని సన్మానించిన పివి మదన్మోహన్**



**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**

భీమదేవరపల్లి మండలం వంగర గ్రామపంచాయతి ఎన్నికల్లో సర్పంచ్ గా ఎన్నికైౖ గజ్జెల సృజన రమేశ్, ఉప సర్పంచ్ ఒల్లాల రమేశ్, వార్డు సభ్యులను పి.వి.కుటుంబ సభ్యుల పక్షాన భీమదేవరపల్లి మండల మాజీ ఉపాధ్యక్షుడు, పి.వి.నరసింహారావు సోదరుడైన పివి మనోహర్ రావు కుమారుడు పి.వి.మదన్ మోహన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. వంగర గ్రామంలోని పి.వి.మ్యూజియంలో ఈ సన్మాన కార్యక్రమం జరిగింది. అంతకు ముందు సర్పంచ్ స ృజనతో పాటు ఉప సర్పంచ్ రమేశ్ పి.వి.విగ్రహానకి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పి.వి.మదన్ మోహన్ మాట్లాడుతూ.. వంగర గ్రామం అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళ్లేందుకు తమ కుటుంబ సభ్యుల సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. దేశ ప్రధానిగా పి.వి.పంచాయతి రాజ్ చట్ట సవరణ ద్వారా స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించిన ఘనత పి.వి.దే నని ప్రసంసించారు. వంగర గ్రామం ప్రపంచ పుటల్లో సుస్థిర స్థానాన్ని పొందిందని గ్రామ ప్రతిష' ఇనుమడింప చేసే విధంగా నూతన పాలక మండలి క్రుషి చేయాలని కోరారు. నూతన పాలకమండలికి పి.వి.సోదరుడు మనోహర్ రావు, పి.వి.గ్లోబల్ ఫౌండేషన్ చేర్మన్ పి.వి.ప్రభాకర్ రావు, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి శుభాకాంక్షలు తెలిపారని ఆయన వెల్లడించారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ గజ్జెల సృజన మాట్లాడుతూ "భారతరత్న " మాజీ ప్రధాని స్వర్గీయ పి.వినరసింహా రావు సొంత గ్రామం వంగరకు సర్పంచిగా ఎన్నికవడం గర్వంగా ఉందన్నారు.గ్రామాభివృద్ధి లక్ష్యంగా అన్ని వర్గాల సహాయ సహకారాలతో పార్టీలకతీతంగా ముందుకు వెళ్తామని వెల్లడించారు.మాజీ సర్పంచ్ ఆర్.వెంకటరెడ్డి మాట్లాడుతూ వంగర గ్రామాభివృద్ధికి మాజీ ప్రధాని పి.వి. చేసిన సేవలు గొప్పవని, ప్రస్తుతం కుటుంబ సభ్యులు అందుబాటులో ఉంటూ గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నారని చేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో పి.వి.మ్యూజియం భాద్యులు లక్ష్మీకాంతారావు,నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు శ్రీరామోజు మొండయ్య, మారం సతీష్,గజ్జెల రమేశ్,బత్తిన బిక్షపతి,కాల్వ సంపత్, కాంగ్రెస్ నాయకులు సుహాసిని,సతీష్ రెడ్డి,నల్లగోని సురేశ్,వెంకటస్వామి, సియచ్.తిరుపతి రెడ్డి చంద్రారెడ్డి, బుచ్చిరెడ్డి,గజ్జెల సంజీవ్,ఆవుల రాజయ్య,కాల్వ మల్లయ్య,బొగ్గు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించండి

**-కాంగ్రెస్తోనే అభివృద్ధి సాధ్యం**
**-కాంగ్రెస్ నేత ప్రణవ్**
**-వీణవంక మండలంలో పంచాయతీ ఎన్నికల ప్రచారం నిర్వహించిన ప్రణవ్**



**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి,హుజురాబాద్)**

గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ, సంక్షేమ పథకాలు అందరికి అందజేస్తామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శనివారం వీణవంక మండలం బేతిగల్, కనపర్తి, వలాపూర్, నర్సింగాపూర్, కిష్టం పేట, గంగారం, చల్లూరు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతుగా ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామస్థులు డప్పు చప్పుళ్ళతో, మంగళహారతులతో, బాణాసంచా కాల్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రణవ్ ఆయా గ్రామాల్లో జరిగిన సభల్లో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలకు సంక్షేమ పథకాలు అందజేస్తోందని, అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపిస్తే.. అభివ ృద్ధికి నిధులు వరదలా వస్తాయని, ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు సెంటిమెంట్ రాజకీయాలతో ప్రజలను మోసం చేయడం తప్ప ఏం చేయడం లేదని విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నర్సింగపూర్,వీణవంక రోడ్ పనులు పూర్తి చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత రోడ్ నిర్మాణ పనులు పూర్తి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీణవంక మండల నాయకులు, మార్కెట్ డైరెక్టర్లు, గ్రామశాఖ అధ్యక్షులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

**ప్రణవ్ సమక్షంలో.. మర్రిపల్లిగూడెం నుండి కాంగ్రెస్లో చేరికలు**

కమలాపూర్ మండలం మర్రిపల్లిగూడెం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరుపున గెలిచిన 2 వార్డు సభ్యుడు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ సమక్షంలో సుమారు 50 మందితో శనివారం కాంగ్రెస్లో చేరారు. ప్రణవ్ పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ..గ్రామంలో కార్యకర్తలు ఐక్యంగా చేశారని,తృటిలో సీటు చేజార్చుకున్నామని,బాగా కష్టపడ్డా రని కార్యకర్తలను అభినందించారు. అధైర్య పడవద్దని, వారికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మర్రిపల్లిగూడెం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నేడు పెగడపల్లి మండలంలో మంత్రి పర్యటన

**చురకలు విలేఖరి పెగడపల్లి, డిసెంబర్ 13 :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలో నిర్వహించనున్న మూడవ విడత స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారం సందరరేగా ధర్మపురి శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నేడు పగడపల్లి మండలంలో పర్యటించి, సర్పంచ్ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు మంత్రి కార్యాలయం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు ఉదయం గం.9:30ని.లకు నంచర్ల గ్రామంలోని సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు,అనంతరం నంచర్ల గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నికలబరిలో ఉన్న కుంటాల మహేశ్వరి- విష్ణుకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తారని, ఉదయం గం.10:30 ని.లకు పెగడపల్లి మండల కేంద్రంలో ఓరుగల అరుణ - శ్రీనివాస్కు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తారని, బతికపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి ముంజ మహేశ్వరి - మధు కు మద్దతుగా ఉదయం గం. 11.30 ని.లకు మంత్రి లక్ష్మణ్ కుమార్ ప్రచారం నిర్వహిస్తారని మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపారు.

## క్రీడలను సద్వినియోగం చేసుకోవాలి

**-ఆర్.జి-త్రీ జి.యం**



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ డిసెంబర్ 13 :** సింగరేణి సంస్థ యాజమాన్యం ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్న క్రీడలను సద్వినియోగం చేసుకోవాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు.రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక సి.ఇ.ఆర్. క్లబ్ లో 2025-26 సంవత్సరానికి గాను నిర్వహించిన క్రీడా వార్షికోత్సవ వేడుకలకు వారు ముఖ్య అతిథిగా హాజరై వివిధ క్రీడా, సాంస్కృతిక పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా ప్రతి సంవత్సరం ఉద్యోగులకు వివిధ రకాల ఆటల పోటీలతో పాటు, సాంస్కృతిక పోటీలు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉద్యోగులకు శారీరక దారుఢ్యంతో పాటు, మానసిక ఉల్లాసం కలిగించడం కోసం క్రీడలు నిర్వహిస్తున్నామని అన్నారు. క్రీడలతో క్రమ శిక్షణ కూడా పెరుగుతుందన్నారు. కావున యువ ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సింగరేణి సంస్థలో నైపుణ్యం ఉన్న క్రీడాకారులు చాలా మంది ఉన్నారని, వారి ఎదుగుదల కోసం సంస్థ యాజమాన్యం మంచి శిక్షణ ఇస్తూ ప్రోత్సహిస్తుందన్నారు. ప్రతి క్రీడాకారుడికి నిత్య సాధన అవసరమని, సాధనతోనే విజయాలు వరిస్తాయని అన్నారు. క్రీడా పోటీలలో గెలుపు ఓటములు సహజమని, ఓడిపోతే నిరుత్సాహ పడకుండా, ఓటమే గెలుపుకు తొలి మెట్టుగా భావించి ముందుకెళ్లాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఉద్యోగి వ్యాయామానికి, క్రీడలకు ప్రాధాన్యతనిచ్చి ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలన్నారు. కోల్ఇండియా స్థాయి, కంపెనీ స్థాయి, రీజినల్ స్థాయి పోటీలలో రాణించి విజేతలుగా నిలిచిన ఉద్యోగులందరికీ అభినందనలు తెలియజేశారు. మహిళా ఉద్యోగులు కూడా ఉత్సాహంతో క్రీడలలో పాల్గొనడమే కాకుండా, కోల్ ఇండియా స్థాయిలో రాణించడం సంతోషకరమన్నారు. క్రీడా సూర్తితో పాటు నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.అనంతరం క్రీడాకారులు ఈ నెల 31 తేదీన పదవి విరమణ పొందనున్న రామగుండం -3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ను క్రీడాకారులు ఘనంగా సన్మానించారు. అలాగే కోల్ ఇండియా స్థాయిలో బాడీ బిల్డింగ్ విభాగం లో కాంస్య పతకాన్ని సాధించిన అర్జున్ ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షులు కోల శ్రీనివాస్, ఎస్వోటుజియం ఎం.రామ్మోహన్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఫైనాన్స్ డిజియం సి.జె.సురేఖ, ఎస్టేట్స్ అధికారి కె.ఐలయ్య, డివై పి.ఎం వి.సునీల్ ప్రసాద్, గౌరవ కార్యదర్శి సాయిస్వరూప్, ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, క్రీడాకారులు, క్రీడాకారిణిలు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## నందగిరి గ్రామ సర్పంచ్ అభ్యర్థి ప్రమాద ఘటనపై మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆరా

**-కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన పెగడపల్లి ఎస్ఐ కిరణ్ కుమార్**

**చురకలు విలేఖరి పెగడపల్లి, డిసెంబర్ 13 :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని నందగిరి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ధనాల సురేష్ శనివారం నందగిరి గ్రామంలో ప్రచారం నిర్వహించారు.ఇంటింటి ప్రచారం చేస్తున్న సమయంలో శనివారం మధ్యాహ్నం గుర్తు తెలియని వ్యక్తులు షిఫ్ట్ కారుతో ధనాల సురేష్ ను ఢీ కొట్టారు. ఈ కారు ఢీ కొట్టిన ప్రమాద ఘటనలో ధనాల సురేష్ కింద పడిపోగా కాళ్లపై నుండి కారు వెళ్లగా, కాళ్లకు వీపు భాగంలో గాయాల పాలైనట్లు స్థానికులు తెలిపారు. కారు ఢీకొట్టే విషయాన్ని ప్రక్కనున్న వ్యక్తి సహాయంతో సురేష్ ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నాడు. వెంటనే స్థానికులు కరీంనగర్ హాస్పిటల్ కు తరలించి, సురేష్ కు చికిత్స చేయించారు. ఈ ప్రమాద ఘటనపై విషయం తెలుసుకున్న మంత్రి లక్ష్మణ్ కుమార్ ఫోన్ ద్వారా ధనాల సురేష్ తో మాట్లాడి ప్రమాద ఘటనపై ఆరా తీసి, ప్రమాద ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసు వారిని ఆదేశించారు. ధనాల సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెగడపల్లి ఎస్ఐ కిరణ్ కుమార్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

# ద్విముఖ పోరులో విజయం ఎవరిని వరించునో?

**-తుమ్మనపల్లిలో.. ఉత్కంఠ భరితంగా పంచాయతీ పోరు**

**-చక్రం తిప్పుతున్న సాక్షి బ్యూరో గడ్డం రాజిరెడ్డి**

(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్) : హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి లో పంచాయతీ పోరు ఆసక్తికరంగా సాగుతోంది. ఇక్కడ బిఆర్ఎస్ బల పర్చిన అభ్యర్థి లేకపోగా..కాంగ్రెస్, బీజేపీ బలపర్చిన అభ్యర్థుల మధ్య ఆసక్తికర పోరు సాగుతోంది.ఇక్కడ ఎన్నిక 17న జరిగింది.కాంగ్రెస్ బల పర్చిన అభ్యర్థిగా అన్నాడి మాధవి రవీం దర్ రెడ్డి, బేతి సులోచన తిరుపతి రెడ్డి ఇద్దరు మాత్రమే పోటీ చేస్తున్నారు.



అన్నాడి మాధవి



బేతి సులోచన

గ్రామంలో 10 వార్డులు ఉండగా.. 2047 మంది ఓటర్లున్నారు. ఇందులో 973 పురుషులు కాగా. మహిళలు 1074. కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్న అన్నాడి మాధవి భర్త రవీందర్‌రెడ్డి సాక్షి బ్యూరో ఇంచార్జి గడ్డం రాజిరెడ్డికి బావ మరిది కావడం విశేషం.రాజిరెడ్డికి ఉత్తర తెలంగాణాలో విస్తృత సంబంధా లున్నాయి.అయనకు స్థానికంగా మంచి సంబంధాలున్నాయి. సాక్షి బ్యురోగా ఆదిలాబాద్,నిజామాబాద్ ,కరీంనగర్లో పనిచేసి ప్రస్తుతం వరంగల్ లో పనిచేస్తున్నారు.ఈ గ్రామానికి వొడితల కుటుంబంతో అనుబంధం ఉంది.ఇక్కడ బిఆర్ఎస్ నాయకులు సర్పంచ్ ఎన్నిక విషయంలో ఒక్కట య్యారు.సర్పంచ్ ఎన్నిక పార్టీలకు అతీతంగా జరుగుతుం డడంతో.. బహి రంగంగా రవీందర్ రెడ్డికి రాజకీయా లకు అతీతంగా మద్దతు ఇస్తున్నట్లు తెలుస్తోంది. మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు ఏనుగు సత్యనారా యణ రెడ్డి (సత్తిరెడ్డి),మాజీ సర్పంచ్ పోతారం భాస్కర్,గూడూరు ప్రతాప రెడ్డి, పాత్రికేయుడు సురుకంటి తిరుపతి రెడ్డి,మాజీ ఎంపిటిసి బొక్కల రామ్ రెడ్డి,యాళ్ల రాజేశ్వర్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ బేతి రాజిరెడ్డి, యాళ్ల యతీ శ్వర్ రెడ్డి, మిడిదొడ్డి రాజు (కొక్కు) కాంగ్రెస్ బలపర్చిన మాధవి రవీందర్ రెడ్డికి మద్దతు ఇస్తున్నారు. మాజీ సర్పంచ్ యాళ్ల శ్రీనివాస్ రెడ్డి, గోపగాని సమ్మయ్య,నర్రా శ్రీనివాస్ రెడ్డి, ఈరెల్లి శ్రీనివాస్ తదితరులు బిజెపి బలపర్చిన బేతి సులోచన తిరుపతిరెడ్డికి మద్దతు ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఏదిఏమైనా తుమ్మనపల్లి గ్రామంలో ఎవరు గెలు స్తారు? అనేది రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేపుతోంది.

### హిర ఫౌండేషన్ కరీంనగర్ ఆధ్వర్యంలో

# మస్జిద్ ఇమామ్లకు స్వెటర్లు పంపిణీ

**-గ్రామీణ ప్రాంత మస్జిదుల ఇమామ్ల సంక్షేమమే హిర ఫౌండేషన్ లక్ష్యం**

**-ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్**

కరీంనగర్ కొత్తపల్లి డిసెంబర్ 13 : గ్రామీణ ప్రాంతాల మస్జిద్ ఇమామ్ ల సంక్షేమమే లక్ష్యంగా హిర ఫౌం డేషన్ కరీంనగర్ గత 25 సంవత్స రాలుగా కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో సేవలను అందిస్తుందని, ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్ అన్నారు. శనివారం నగరంలోని రేకుర్తి షేఖాన్ నగర్‌లోని మస్జిదే షేఖాన్‌లో, కరీం నగర్ ఉమ్మడి జిల్లాలోని 50 గ్రామాల మస్జిదుల ఇమామ్లకు, వారి కుటుంబ సభ్యులకు సతీసమేతంగా శీతాకాలం






దృష్ట్యా 100 స్వెటర్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ముఫ్తి ఘి యాస్ మోహియోద్దీన్ మాట్లాడుతూ.. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో గత 25 సంవత్సరాలుగా అలుపెరగకుండా శీతాకాలం వచ్చినప్పుడల్లా గ్రామీణ ప్రాంతాల మస్జిద్ ఇమామ్లకు రగ్గులను, బ్లాంకెట్లను, సోలాపూర్ బెడ్ సీట్లను నిర్విరామంగా, పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇంతే కాకుండా హిర ఫౌండేషన్ ద్వారా రంజాన్ మాసంలో పేదలకు బియ్యం వంట సామాగ్రి బక్రీద్ మాసంలో మాంసాన్ని పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు.ఇదంతా దాతల సహకారంతో ఈ పంపిణీ కార్యక్ర మాన్ని నిర్విరామంగా జరుపుతున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో హాఫిజ్ అహ్మద్ హిష్జి,కలీం షరీఫ్,హాఫీజ్ ఫరీద్,అబ్దుల్ రాఫె,మహమ్మద్ రఫీ అబ్దుల్ హమీద్ తదితరులు పాల్గొన్నారు.









## ఉప్పల్‌లో గోల్ సంబరం : మెస్సీ- రేవంత్ భాగస్వామ్యంతో ఫుట్‌బాల్ ఉత్సవం



**-రామ కిష్టయ్య సంగన భట్ల**

**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్**

ఉప్పల్ స్టేడియం శనివారం సాయంత్రం కేవలం ఒక క్రీడా వేదికగా మాత్రమే కాకుండా, రాజకీయ- క్రీడా-సాంస్కృతిక ఉత్సవంగా మారింది. నిండుగా కిక్కిరిసిన గ్యాలరీలు,జెండాలు-బ్యానర్లు, అభిమానుల నినాదాల మధ్య ఫుట్‌బాల్ మైదానం ఓ ఉత్సాహ సముద్రంలా కనిపించింది. అపర? టీమ్ తరపున ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ, సింగరేణి టీమ్ తరపున తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మైదానంలోకి అడుగు పెట్టగానే స్టేడియం ఒక్కసారిగా హోరెత్తింది. ప్రత్యేక అతిథిగా రాహుల్ గాంధీ హాజరు కావడంతో ఈ మ్యాచ్‌కు రాజకీయ ప్రాధాన్యత కూడా మరింత పెరిగింది. ఆట మొదలు కానుందనే సంకేతంతోనే అభిమానుల్లో ఉత్కంఠ గరిష్ట స్థాయికి చేరింది.విసిల్ మోగగానే ఆట వేగం అందుకుంది. మెస్సీ తనదైన బాల్ కంట్రోల్‌తో, చిన్న చిన్న పాసులతో అపర్ణ టీమ్ దాడికి ప్రాణం పోశాడు. మరోవైపు రేవంత్ రెడ్డి మైదానంలో చురుకుగా కదులుతూ, జట్టు ఆటగాళ్లను ప్రోత్సహిస్తూ ముందుకు నడిపించారు.ఈ మ్యాచ్‌లో అత్యంత భావోద్వేగ క్షణం రేవంత్ రెడ్డి తన మనవడితో కలిసి బాల్‌ను మైదానంలోకి తీసుకొచ్చిన సందర్భం. ఆ దృశ్యం స్టేడియంలోని వేలాది మందిని ఒక్కసారిగా కదిలించింది. రాజకీయ నేతగా మాత్రమే కాకుండా, కుటుంబానికి పెద్దగా, ఒక తాతగా ఆయన చూపిన ఆ ఆత్మీయతకు చప్పట్లు ఆగలేదు.ఆట మధ్యలో సింగరేణి టీమ్ దాడి ఊపందుకుంది. రేవంత్ రెడ్డి సరైన సమయంలో ముందుకు దూసుకెళ్లి గోల్ పోస్ట్ వైపు బలమైన షాట్ తీసి గోల్ సాధించగానే గ్యాలరీలు హర్షధ్వానాలతో మార్మోగాయి. సీఎం గోల్ చేశారనే ఉత్సాహం అభిమానుల్లో రెట్టింపు అయింది. దీనికి ప్రతిగా మెస్సీ తన ప్రతిభను మరోసారి చాటాడు. ఒక సుదూర బాల్‌ను అందుకొని, గోల్ దిశగా కాకుండా దూరంగా గ్యాలరీ వైపు ఫుట్‌బాల్‌ను తన్నుతూ సరదాగా ప్రేక్షకులను ఉర్రూతలూగించాడు. అది కేవలం సరదా షాట్ అయినప్పటికీ, మెస్సీ స్టైల్‌కు నిదర్శనంగా నిలిచింది.ఆట చివరి దశకు చేరుకోగానే పెనాల్టీ షూట్‌ఔట్‌కు రంగం సిద్ధమైంది. ఉత్కంఠభరిత వాతావరణంలో రేవంత్ రెడ్డి ముందుకు వచ్చి, ప్రశాంతంగా తన పెనాల్టీని గోల్‌గా మలిచారు. అభిమానుల అరుపులు, చప్పట్లు, నినాదాలతో స్టేడియం మరోసారి కంపించింది. వెంటనే మెస్సీ పెనాల్టీకి వచ్చి, తనదైన శైలిలో గోల్‌కీపర్‌ను మోసం చేస్తూ నెట్‌ను తాకించాడు. ఆ క్షణం ఫుట్‌బాల్ కళకు పరాకాష్టగా నిలిచింది. ఈ రెండు గోల్స్‌తో మ్యాచ్ కేవలం స్కోర్ పరంగానే కాకుండా, భావోద్వేగ పరంగానూ మరింత ఎత్తుకు చేరింది.మ్యాచ్ ముగిసిన తరువాత ఆటగాళ్లంతా అభిమానులకు అభివాదాలు చేస్తూ గ్యాలరీల చుట్టూ తిరిగారు. మెస్సీ చేతులు ఊపుతూ, చిరునవ్వుతో ప్రేక్షకులను పలకరించగా, రేవంత్ రెడ్డి కూడా అభిమానుల వైపు చేతులెత్తి అభివాదం చేశారు. రాహుల్ గాంధీతో కలిసి ఆటగాళ్లతో ఫోటో సెషన్ నిర్వహించడంతో ఆ సాయంత్రం మరింత గుర్తుండిపోయే జ్ఞాపకంగా మారింది. ఫ్లాష్‌ల వెలుగుల్లో, నవ్వుల మధ్య తీసిన ఆ చిత్రాలు రాజకీయ-క్రీడా సంగమానికి ప్రతీకలుగా నిలిచాయి.ఈ మ్యాచ్ ఒక విజయం-ఓటమి కథ  కాదు. ఇది క్రీడ ప్రజలను ఎలా ఒక్క తాటిపైకి తెస్తుందో, రాజకీయ హోదాలు మైదానంలో ఎలా కరిగి పోతాయో చూపించిన అనుభవం. ఉప్పల్ స్టేడియం సాక్షిగా, మెస్సీ ప్రతిభకు, రేవంత్ రెడ్డి ఉత్సాహానికి, అభిమానుల ప్రేమకు మధ్య జరిగిన ఈ ఫుట్‌బాల్ సంబరాన్ని హైదరాబాద్ చాలా కాలం గుర్తు పెట్టుకుంటుంది.